



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం, నవంబర్ 8, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 6 | వెల 4/-


## రాష్ట్ర ప్రజల కలలను కాలరాస్తున్న టిఆర్ఎస్ సర్కార్



**ఆదివాసీలు, గిరిజనుల మేలు కోసం ఎంతో చేసిన యూ పీ ఏ ప్రభుత్వం**

**అంతా లాగేసుకుంటున్న సీఎం కేసీఆర్**

**తెలంగాణలో నిర్వహించిన పాదయాత్ర ను ఎప్పటికీ మర్చిపోలేను**

**కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ**



వార్త మిర్రర్, హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ప్రజలుకంటున్న కలలను తెరాస ప్రభుత్వం కాలరాస్తోంది. ఆదివాసీలు, గిరిజనుల కోసం యూపీఏ ప్రభుత్వం ఎంతో చేసింది. కానీ, ఈ ప్రభుత్వం అంతా లాగేసుకుంటోంది. ఒక మాట స్పష్టంగా చెప్పగలను. తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వస్తేనే ఎవరి భూములు వారికి దక్కుతాయని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ అన్నారు. గతంలోనూ తెలంగాణకు రావడం.. సమావేశాలకు హాజరవడం.. తిరిగి వెళ్లిపోవడం.. ఇలా జరిగేది. కానీ, ఈసారి నేను, కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పాదయాత్రలో పాల్గొని ప్రజలతో కలిసి ప్రయాణం చేశాం. ఎన్నో వర్గాల ప్రజలకు కలిశాం. నేను నడుస్తుంటే ఎన్నో విషయాలు గమనించాను. అది జరగకుండా ఏ శక్తి అడ్డుకోలేదు. యాత్రలో భాగంగా రైతులతో మాట్లాడాను. సంతోషంగా ఉన్నానని ఒక్క రైతు కూడా నాతో చెప్పలేదు. తెలంగాణలో కలిసిన రైతుల్లో ఒక్కరికి కూడా వ్యవసాయం లాభసాటిగా లేదు. హింస, ద్వేషం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా నేను భారత్ జోడో యాత్రను ప్రారంభించాను. లక్షల మంది ప్రజలు యాత్రను కొనసాగించేందుకు కావాల్సిన శక్తిఇచ్చారు. ఈ యాత్రలో భాగంగా నేను ఎంతో నేర్చుకున్నాను. తెలంగాణలో చేసిన పాదయాత్రను నేను ఎప్పుడూ మర్చిపోను" అని రాహుల్ గాంధీ అన్నారు.

## త్వరలో జమ్ముకశ్మీర్‌కు రాష్ట్ర హెూదా.. నిర్మలాసీతారామన్ వెల్లడి



జమ్ముకశ్మీర్‌లో అధికారాన్ని ఎలాగైనా గుప్పిట్లోకి తీసుకోవాలని బీజేపీ అగ్రనాయకత్వం కుట్రపన్నుతున్నది. ఇప్పటికే జమ్ముకశ్మీర్‌ను రెండు భాగాలుగా విభజించి కేంద్ర పాలిత ప్రాంతాలను ప్రకటించిన కేంద్రం.. ఇప్పుడు మళ్లీ కొత్త నాటకానికి తెరలేపే ప్రయత్నం చేస్తున్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ వ్యాఖ్యలు.. బీజేపీ కుట్రలను బహిర్గతపరుస్తున్నాయి. త్వరలో జమ్ముకశ్మీర్‌కు రాష్ట్ర హెూదా వచ్చే అవకాశం ఉన్నదన్న కేంద్ర మంత్రి.. వెంటనే మాట మార్చి రాబోయే రోజుల్లో ఇలా జరిగే అవకాశాలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. న్యూఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో రాష్ట్రాలకు కేంద్రం ఇస్తున్న నిధుల గురించి ఆర్థిక మంత్రి మాట్లాడుతూ ఈ విధంగా వ్యాఖ్యానించడం జమ్ముకశ్మీర్ రాజకీయాల్లో కలకలం రేపింది. నిర్మలా సీతారామన్ వ్యాఖ్యలపై అటు బీజేపీ అధిష్టానంతోపాటు ఇటు జమ్ముకశ్మీర్ పార్టీల్లో తీవ్ర చర్చ కొనసాగుతున్నది. నిజంగానే జమ్ముకశ్మీర్‌కు రాష్ట్ర హెూదా ఇవ్వనున్నారా? అని పలువురు ప్రజాప్రతినిధులు జర్నలిస్టుల వద్ద ఆరా తీస్తూ కనిపించారు. 14వ ఆర్థిక సంఘం నివేదికను ప్రధాని నరేంద్ర మోదీ పూర్తిగా ఆమోదించారని నిర్మలా సీతారామన్ తెలిపారు. అందువల్ల, ఇవాళ పన్నుల్లో 42 శాతం రాష్ట్రాలకు ఇస్తున్నామన్నారు. జమ్ముకశ్మీర్ రాష్ట్రం కానందున ప్రస్తుతం 41 శాతం ఇస్తున్నామని, త్వరలో రాష్ట్రంగా మారుతున్నందున ఈ శాతం పెరుగుతుందని.. చెప్తూ అసలు విషయం బయటపెట్టారు. అవినీతికి తావులేకుండా పారదర్శకతతో పని చేస్తున్నానని ఆర్థిక మంత్రి అన్నారు. నాకు బీజేపీ పాలిత రాష్ట్రాలు, బీజేపీయేతర రాష్ట్రాలు అనే తేడా లేదని నిర్మలమ్మ చెప్పారు.

# పెండింగులో గవర్నర్ వద్దే 7 బిల్లులు

**రాజ్ భవన్ కు వచ్చి చర్చించాలని విద్యాశాఖ మంత్రికి సూచన.. యూజీసీకి సైతం గవర్నర్ లేఖ**

**8 ఏళ్లుగా యూనివర్సిటీలలో ఖాళీలను ఎందుకు భర్తీ చేయలేదు : గవర్నర్ తమిళి సై**

వార్త మిర్రర్, హైదరాబాద్: తెలంగాణలోని విశ్వవిద్యాలయాల ఉమ్మడి నియామక బిల్లుపై గవర్నర్ తమిళసై సౌందరరాజన్ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. రాజ్ భవన్ కు వచ్చి బిల్లుపై చర్చించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి గవర్నర్ సూచించారు. ఈ బిల్లుపై అభిప్రాయం కోరుతూ యూజీసీకి సైతం గవర్నర్ లేఖ రాశారు. తెలంగాణ శాసనసభ, మండలి ఇటీవల ఆమోదించిన 7 బిల్లులు ప్రస్తుతం గవర్నర్ వద్దే పెండింగ్లో ఉన్నాయి. అందులో కీలకమైన విశ్వవిద్యాలయాల ఉమ్మడి నియామక బిల్లు ఒకటి. పెద్ద ఎత్తున ఉద్యోగ నియామకాలు, విశ్వవిద్యాలయాల్లోనూ అధ్యాపకుల భర్తీని చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అందుకోసం ఉమ్మడి నియామక బోర్డును ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. అందుకు అనుగుణంగా బిల్లును ప్రవేశపెట్టి శాసనసభ, మండలిలో ఆమోదించింది. ఇప్పటివరకు గవర్నర్ ఆమోదం పొందకపోవడంతో ప్రస్తుతం విశ్వవిద్యాలయాల్లో నియామకాలు చేపట్టేందుకు వీలు లేకుండా పోయింది. ఇటీవల విద్యార్థి సంఘాలు, రాష్ట్ర



ప్రభుత్వం నుంచి బిల్లు ఆమోదంపై ఒత్తిడి వస్తోంది. రెండు రోజుల్లో బిల్లు ఆమోదించకపోతే రాజ్ భవన్ ముట్టడిస్తామని తెలంగాణ విశ్వవిద్యాలయాల విద్యార్థి ఐకాస పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలోనే తమిళిపై రాష్ట్ర ప్రభుత్వం, యూజీసీకి లేఖ రాశారు. ఈ బిల్లు ఆమోదించడం ద్వారా ఏమన్నా న్యాయపరమైన సమస్యలు వస్తాయా? అలా జరిగితే ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని గవర్నర్ ప్రశ్నించారు. యూజీసీకి సైతం లేఖ రాసిన తమిళిసై.. బిల్లుపై అభిప్రాయాన్ని కోరారు. గత మూడేళ్లుగా ఖాళీలను భర్తీ చేయాలని పదేపదే చెబుతున్నా.. ఎందుకు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత 8 ఏళ్లుగా రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో ఖాళీలు ఉన్నప్పటికీ ఎందుకు భర్తీ చేయడం లేదనిప్రశ్నించారు. ఇప్పుడు కొత్తగా ఉమ్మడి నియామక బోర్డు తీసుకురావడం ద్వారా మళ్లీ న్యాయపరమైన చిక్కులు తలెత్తుతాయని.. నియామకాలు ఆలస్యమవుతాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. అంతేకాకుండా విశ్వవిద్యాలయాలు దెబ్బ తింటాయని లేఖలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో విద్యాశాఖ మంత్రి రాజభవన్ వచ్చి బిల్లుపై చర్చించాలని తమిళిసై సూచించారు.





# మునుగోడు అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

**ఎన్నికల హామీలను కార్యాచరణలో పెట్టాలి**

**మంత్రి జగదీశ్వర్ రెడ్డిని ఆదేశించిన సీఎం కేసీఆర్**

**సీఎం కేసీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కూసుకుంట్ల**

**పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేసిన నేతలను అభినందించిన సీఎం**

వార్త మిర్రర్, ఉమ్మడి నల్గొండ : మునుగోడు ఉప ఎన్నికలో గెలిచిన టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సోమవారం ప్రగతి భవన్ లో ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు గారిని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. తనకు అవకాశమిచ్చి తన విజయానికి కారణమైనందుకు మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ., సిఎం కెసిఆర్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కూసుకుంట్ల కు శుభాకాంక్షలు తెలిపిన సిఎం కెసిఆర్ శాలువాతో ఆయనను సత్కరించి దీవించారు. కాగా...మునుగోడు అభ్యర్థి విజయం కోసం కృషి చేసినందుకు పార్టీ నేతలను సిఎం కెసిఆర్ ఈ సందర్భంగా అభినందించారు. పార్టీ మీద, నాయకత్వం మీద విశ్వాసంతో మునుగోడు ప్రజలు టిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించారని సిఎం పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కార్యాచరణలో పెట్టేందుకు పూనుకోవాలని సిఎం కెసిఆర్ సూచించారు. సంబంధిత శాఖల మంత్రులు అధికారులతో సమన్వయం చేసుకుంటూ అందుకు తగిన విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని మంత్రి జగదీశ్ రెడ్డిని సిఎం కెసిఆర్ ఆదేశించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా మంత్రి జి. జగదీశ్ రెడ్డి నేతృత్వంలో ప్రజాప్రతినిధులు పలుపురు పార్టీ నేతలు సిఎం కెసిఆర్ ను కలిసారు. సిఎం ను కలిసిన వారిలో మంత్రి జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్యేలు గ్యాదరి కిశోర్, కంచర్ల భూపాల్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, గొంగిడి సునిత, బొల్లం మల్లయ్య యాదవ్, ఆశన్నగారి జీవన్ రెడ్డి, పైల్ల శేఖర్ రెడ్డి, సైదిరెడ్డి, రవీంద్ర కుమార్ నాయక్, భాస్కర్ రావు, ఎమ్మెల్సీ ఎం.సి కోటిరెడ్డి, పార్టీ నేత సోమా భరత్ కుమార్, ఉమా మాధవరెడ్డి చైర్మన్లు దూదిమెట్ల బాలరాజు, మేడె రాజీవ్ సాగర్, ఎ. సందీప్ రెడ్డి, మందాడి సైదిరెడ్డి చాడా కిషన్ రెడ్డి, వేంరెడ్డి నర్సింహారెడ్డి, శంకర్ తదితరులున్నారు.

**బొల్లా శివశంకర్ ను అభినందించిన సీఎం కేసీఆర్**

ముఖ్యమంత్రి కేసీఆర్ ని కేటీఆర్ ను సంస్థాన్ నారాయణపురం మండల మాజీ జెడ్ పి టి సి, అఖిలభారత పద్మశాలి రాజకీయ కమిటీ అధ్యక్షుడు బొల్లా శివశంకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లు ఎన్నికల్లో బొల్లా శివశంకర్ నిర్వహించిన వినూత్న ప్రచారాన్ని అభినందించారు. పద్మశాలీలు అధికంగా ఉన్న మునుగోడు నియోజకవర్గంలో పద్మశాలీలకు, చేనేత కార్మికుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో శివశంకర్ సక్సెస్ అయ్యారని కితాబునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మంత్రి జగదీశ్వర్ రెడ్డి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్యే లు పాల్గొన్నారు.


దీపావళి శుభాకాంక్షలతో...

నిజాలను నిర్భయంగా చెప్పేందుకు... అవినీతి, అక్రమాల గుట్టు విప్పేందుకు... ప్రజా సమస్యల పరిష్కారానిపై, రాజకీయ నాయకులు తెర వెనుక బాగోతాలను తేట తెల్లం చేసేందుకు... మీ ముందుకు వస్తున్న

వార్త మిర్రర్ న్యూస్ ఛానల్

ఆదరించండి... ఆశీర్వదించండి

ఉప్పల వెంకటేష్, నెట్ వర్క్ ఇంచార్జీ

919949222450



## జోడో యాత్రలో పాల్గొన టీపీసీసీ నేత జువ్వాడి కృష్ణరావు

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 07 పేద ప్రజల కోసం రాహుల్ గాంధీ. చేస్తున్న జోడో పాదయాత్ర లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు. టీపీసీసీ నేత జువ్వాడి కృష్ణ రావు, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి యాత్ర లో పాల్గొన్నారు. రాహుల్ గాంధీ, పాదయాత్ర తో దేశంలో పెను మార్పులు రావడం ఖాయం అని అన్నారు.జోడో యాత్ర లో మెటుపల్లి బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి .కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అద్యక్షుడు ఏలేటి మహిపల్ రెడ్డి. పైడిమడుగు గ్రామ అధ్యక్షుడు జనార్ధన్.ఇబ్రహీంపట్నం మండల నాయకులు. భాస్కర్ రెడ్డి.కోరుట్ల మండల యువజన కాంగ్రెస్ అద్యక్షుడు పన్నాల అంజిరెడ్డి. మెటుపల్లి పట్టణ.మండల అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్. అక్కపెల్లి. తదితరులు పాల్గొన్నారు



## పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్ఏ దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా హస్తినాపురం వార్త మిర్రర్ నవంబర్ 07 : ఈ రోజు ఎల్ బి నగర్ నియోజకవర్గం నాగోల్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల యందు అభివృద్ధి పనుల శంకుస్థాపన మరియు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిలుగా హాజరై పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు న్యూ అజయ్ నగర్ కాలనీ బండ్లగూడ నందు సుమారు 20 లక్షల రూపాయల వ్యయంతో వీ.డి.సీ.సీ. రోడ్డు పనులకు శంకుస్థాపన.శివాలయం టెంపుల్ శివపురి కాలనీ నందు సుమారు 20 లక్షల రూపాయలతో వీ.డి.సీ.సీ.రోడ్డు పనులకు శంకుస్థాపన. ఈశ్వరపురి కాలనీ నందు దాదాపు 30 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన పార్క్ ను ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ స్థానిక తెరాస సీనియర్ నాయకులు ఆనంతుల రాజిరెడ్డి డివిజన్ తెరాస పార్టీ అధ్యక్షుడు తూర్పాటి చిరంజీవి, మరియు టిఆర్ఎస్ నాయకులు సతీష్ యాదవ్ సుర్వీరాజుగౌడ్, జంగయ్య, రమేష్ యాదగిరి రంజిత్,రాజు సీతారాం దామోదర్ గార్లు మరియు వివిధ కాలనీవాసులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే మైనంపల్లి

వార్తా మిర్రర్, మల్కాజ్గిరి : మల్కాజ్గిరి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని మల్కాజ్గిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పేర్కొన్నారు. సోమవారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ సొసైటీ లో 28 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించతలపెట్టిన సీసీ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాముయదవ్ తో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో నెలకొన్న సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల రాము యాదవ్, జిహెచ్ఎంసి అధికారులు కాలనీ వాసులు పాల్గొన్నారు.



## కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన మాజీ కార్పొరేటర్.. పద్మ శ్రీను నాయక్

రంగారెడ్డి జిల్లా హస్తినాపురం వార్త మిర్రర్ నవంబర్ 07 : మునుగోడు ఉపఎన్నికల్లో విజయం సాదించిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కి హస్తినాపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ రమావత్ పద్మ శ్రీను నాయక్ హర్ధిక శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మునుగోడు ఉపఎన్నికలో టిఆర్ఎస్ పార్టీ గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ తెరాస సీనియర్ నాయకులతో కలిసి బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్న టిఆర్ఎస్ నాయకులు

# కలెక్టర్‌గారు మీ ఆదేశాలను అధికారులు అమలు చెయ్యట్లేదు

### సీపీఐ మండల కార్యదర్శి ఉమా మహేష్

గాజులరామరం, వార్త మిర్రర్ నవంబర్ 07 : గత సోమవారం నాడు మేడ్చల్ జిల్లా కలెక్టర్ స్వయంగా గాజులరామరం లో జరుగుతున్న భూకబ్జాలను చూసి వెంటనే బుకబ్జాదారుల పై చర్య తీసుకొని ప్రభుత్వ భూమిలో నిర్మించిన అక్రమ నిర్మాణాలను తొలగించాలని ఆదేశాలు జారీ చెయ్యడం జరిగింది. కానీ వారం రోజులు గడిచిన అధికారులు కేవలం కంటితుడుపు చర్యలు తీసుకోవడం వల్ల ఇంకా పేద ప్రజలు మోసపోతూనే ఉన్నారని, ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతుందని స్వయంగా మీరు చెప్పిన ఆదేశాలను పాటించట్లేదని కావున నిర్లక్ష్యం వహిస్తున్న అధికారుల పై చర్య తీసుకొని ప్రభుత్వ భూమి కాపాడాలని సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది, అధికారులు కొన్ని నిర్మాణాలనే కూల్చివేసి మొత్తం కూల్చివేసినట్లు పై అధికారులకు తప్పుడు సమాచారం అందుతుందని, సర్వే నెంబర్ 329 లో కలెక్టర్ రాకముందు స్తంభాలు,విద్యుత్ సరఫరా లేదని కానీ నేడు స్తంభాలు,విద్యుత్ సరఫరా కూడా వచ్చిందని అదేవిధంగా అక్రమ నిర్మాణాలకు ఇంటి నంబర్లు కూడా ఇవ్వడం చూస్తుంటే కబ్జాదారులు ఎంత దర్జాగా కబ్జా చేస్తున్నారో తెలుస్తోందని ప్రభుత్వ భూమి ప్రజలకైనా దక్కాలి



లేక ప్రభుత్వ అధీనంలో ఉండేంత వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు, కూల్చివేత్తలో కూడా పక్షపాతం వహించడం అధికారులకు తగదని అన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు హరనాథ్,మండల నాయకులు రాములు, శ్రీనివాస్, నరేంద్ర చారి లు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రకాల వైద్యశాలలు ఏర్పాటు చేయడం అభినందనీయం

### ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్ నగర్ నవంబర్ 7 వార్త మిర్రర్ ప్రతినిధి : సోమవారం హుజూర్ నగర్ పట్టణంలో సాయిబాబా థియేటర్ రోడ్ మేఘన హాస్పిటల్ పక్కన అయ్యప్ప కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన సన్ షైన్ డయాగ్నస్టిక్ అండ్ స్కానింగ్ సెంటర్ ను ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మరియు నిమ్మల శ్రీనివాస్ గౌడ్ సూర్యాపేట జిల్లా గ్రంధాలయ చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ. ఒకప్పుడు హుజూర్ నగర్ ప్రాంత ప్రజలు ఇలాంటి స్కానింగ్ మరియు డయాగ్నస్టిక్ సెంటర్లు లేక ఇతర దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని కానీ ఇప్పుడు హుజూర్ నగర్ లో కూడా మురుగైన వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని ఆనందం వ్యక్తం చేశారు. అత్యాధునిక వైద్య పరికరాలతో ఏర్పాటుచేసిన క్లినిక్ తో సరైన వైద్యం అందించి ప్రజలను కాపాడాలన్నారు. అన్ని రకాల వైద్యశాల లతో పట్టణ అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రభుత్వం విద్యా వైద్యం పారిశ్రామిక అభివృద్ధి రంగాలకు ప్రోత్సహిస్తుందన్నారు. హుజూర్ నగర్ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించి పేరు తెచ్చుకోవాలని కోరారు ఈ సందర్భంగా క్లీనిక్ యాజమాన్యం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ గేల్లి అర్చన రవి



వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు పట్టణ అధ్యక్షులు చిట్యాల అమర్నాథ్ రెడ్డి మాజీ మున్సిపాలిటీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ కౌన్సిలర్ ఓరుగంటి కౌన్సిలర్ మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడు రాజు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన జడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్

కడ్తల్ వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 7 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం పెద్దవేములోని బాయి గ్రామపంచాయతీ పరిధిలోని చిన్నవేములోని భాయి తండాకు చెందిన దేపావత్ రాజు ఆదివారం సాయంత్రం అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటీ జిల్లా సభ్యులు, కడ్తాల్ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ ఈరోజు స్థానిక నాయకులతో కలిసి చిన్నవేములోని భాయి తండాకు చేరుకొని రాజు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రాజు మృతదేహానికి పూలమాలేసి నివాళులర్పించారు. తదుపరి రాజు కుటుంబ సభ్యులకు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000/రూపాయల ఆర్థిక సాయం అందించగా, స్థానిక సర్పంచ్ శ్వేతా భూనాధ్ 5000 రూపాయలు, గానుగమర్ల తండా ఉపసర్పంచ్ శారద పాండు 5000/ వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మణ్ పత్తి పాండు సోమ్లా లక్ష్మణ్ దశరథ్ గ్రామ పెద్దలు నాయకులు పాల్గొన్నారు



# కార్పొరేటర్ ఆగం రాజు ఆధ్వర్యంలో నాలా పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యేను కలిసిన సంక్షేమ సంఘం సభ్యులు

నిజాంపేట్, వార్త మిర్రర్ నవంబర్ 07 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కౌసల్య కాలనీకి చెందిన సంక్షేమ సంఘం సభ్యులు సోమవారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ని తన నివాసం వద్ద స్థానిక కార్పొరేటర్ ఆగం రాజు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న వర్షపు నీటి నాలా పనులు వేగంగా పూర్తి చేయాలని, కాలనీ ఎంట్రెన్స్ నుండి మొదలుకొని మియాపూర్ మెయిన్ రోడ్డు వరకు బాక్స్ నాలాను సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ని కోరారు, దీంతో ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడారు, కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు, ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# ఏఐటియుసి జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

### జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్ము భరత్

నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి వార్త మిర్రర్ 07/11 : తెలకపల్లి ఈనెల 15న కొల్లాపూర్ పట్టణంలో జరగనున్న ఏఐటియుసి రెండవ జిల్లా మహాసభలను జిల్లా కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్ము భరత్ అన్నారు సోమవారం మండల కేంద్రంలో మహాసభలకు సంబంధించిన గోడ పత్రికలను, కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎనిమిదేళ్ల పాలనా కాలంలో కార్మిక హక్కులను అరిస్తూ పోరాడి సాధించుకున్న 44 రకాల కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోర్డ విభజించడం జరిగిందని 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచుతూ కార్మికుల శ్రమను దోచుకుంటున్నాడు. ప్రభుత్వ రంగ సంస్థలైన ఎయిర్ ఇండియా, రైల్వే,, రోడ్లు, బిఎస్ఎన్ఎల్, బ్యాంకింగ్ వంటి ప్రజాధనాన్ని కారుజావుగా ప్రవేట్ వ్యక్తులకు దారాదుత్వం చేస్తున్నాడు అనే విమర్శించారు. నిత్యం బడా వ్యక్తుల సేవలో మునుగుతూ కార్మిక కర్షకుల హక్కులను అణగదొక్కుతున్నాడు. అవినీతి వెలికితీత, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు, దేశాన్ని దోచుకెళ్లిన బడా దొంగలకు ఏజెంట్గా వ్యవహరిస్తున్నాడు. రాష్ట్రంలో కెసిఆర్ గ్రామపంచాయతీ, మున్సిపల్ వర్కర్స్, హాస్పిటల్స్ సిబ్బంది, వీఆర్ఏలు, ఆశ ,అంగన్వాడీ ,మిడ్ డే మీల్స్ వంటి స్కీమ్ వర్కర్లను శ్రమ దోపిడీకి గురి చేస్తున్నాడు ఇలాంటి హక్కులు లేవు పింఛన్ సౌకర్యాలు లేవు, కనీస వేతనాలు లేవు సుదీర్ఘకాలం పోరాడిన పట్టించుకోలేదు. కాంట్రాక్టు వ్యవస్థ



ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు ఇలాంటి కొత్త కొత్త పేర్లతో వెట్టిచాకిరి చేయించుకుంటున్నాడు. ఎనిమిదేళ్ల సంవత్సరాల కాలంలో కాంట్రాక్టు వ్యవస్థ ఉండదు ఔట్సోర్సింగ్ వ్యవస్థ ఉండదు అందరూ పర్మింటే ఆ పదాలను రద్దు చేస్తానని రెగల్బ అందరూ పర్మింటే ఆ పదాలను రద్దు చేస్తానని రెగల్బాల్ పలికి గాలికి వదిలేశాడు. ఈ మహాసభలలో గీత మహాసభ నుండి ఈ మహాసభ వరకు నిర్వహించిన పోరాటాలు సాధించిన విజయాలు, కార్మికుల స్థితిగతులు, ఏందిరా ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను సమీక్షించుకొని కొత్త పోరాట కార్యక్రమాన్ని రూపొందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా నాయకులు పి రవీందర్, రైతు సంఘం జిల్లా నాయకులు సూర్య శంకర్ గౌడ్, కార్మికులు మల్లేష్, బ్యాంకు వర్కర్స్ విజయ్, హరిఫ్, లాలు, శివ, సన్నయ్య తదితరులు పాల్గొన్నారు



## అన్నదాన కార్యక్రమానికి ప్రారంభించిన కార్పొరేటర్ లక్ష్మీప్రసన్న

రంగారెడ్డి జిల్లా హస్తినాపురం వార్త మిర్రర్ నవంబర్ 07 : కార్తీక మాసాన్ని పురస్కరించుకొని లింగోజిగూడ డివిజన్ భాగ్యనగర్ కాలని లోని శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం వద్ద తెరాస పార్టీ డివిజన్ ఉపాధ్యక్షులు రావులకోల్ ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి బి ఎన్ రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులు లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కందికంటి శ్రీధర్ గౌడ్ గంగపుత్ర భాస్కర్ భగవంతు రాజ్ కె.రవి యాదవ్ అనిల్ యాదవ్ ఆశిష్ యాదవ్ జై సాయి పార్వతి దేవి సరిత సరస్వతి స్వప్న తదితరులున్నారు.



## కేస్లీ తండాలో ఇచ్చిన మాట నెరవేర్చిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి

వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 7 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం కేస్లీ తండాలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారం తో గ్రామాలలో అభివృద్ధి రాఘవేందర్ రెడ్డి తన స్వంతంగా ఐక్యత ఫౌండేషన్ ద్వారా నిధులను అందిస్తూ గ్రామాలలో నిత్యం అభివృద్ధి పనులు జరుగుతున్నవి వెల్దండ మండల పరిధిలోని కేస్లీ తండాలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి ఇచ్చిన హామీపనులు చురుకుగా కొనసాగుతున్నవి

## పార్టీకి మోసం చేసిన వారిని అధిష్ఠానమే చర్యలు తీసుకుంటుందని భావిస్తున్నాం : కాంగ్రెస్ నేత పాల్వాయి స్రవంతి



యాదాద్రి వార్త మిర్రర్ : కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఎంతో కృషి చేశారు నేను కార్యకర్తలను అభినందిస్తున్న నేను పోటీ చేసింది రెండు అధికార పార్టీలతో ఒక్కొక్క పార్టీ 500 కోట్లకు పైగా ఖర్చు చేసిందని చెప్తున్నారు ఎంత ఖర్చు చేసినా మద్యం డబ్బులు పంచిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిలిపివేస్తామని బెదిరించిన. నీకాస్ అయిన కాంగ్రెస్ కార్యకర్తలు నా వెంట ఉన్నారని అన్నారు కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీకి మోసం చేసిన నాయకులను అధిష్టానానికి వదిలేసా. అని అన్నారు ఒక సంవత్సరంలో రాబోయే ఎన్నికల్లో మునుగోడులో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసుకుంటానని అన్నారు.



## ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి అనుచరుల సక్సెస్ సంబరాలు

### టిఆర్ఎస్ అధ్యక్షులు తాజ్పూర్ శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ : ఎన్నికల సందర్భంగా చౌటుప్పల్ మండలం జై కేసారంలో ఇన్చార్జిగా భువనగిరి ఎమ్మెల్యే పైర్ల శేఖర్ రెడ్డి వ్యవహరించారు ఎన్నికల ఫలితాల్లో జై కాసారంలో టిఆర్ఎస్ అధిక ఓట్లు సాధించడంతో పైళ్ల శేఖర్ రెడ్డి సక్సెస్ తో భువనగిరి టిఆర్ఎస్ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పల్లెపాటి రవికుమార్ ఎడ్ల దుర్గయ్య నక్క జంగయ్య కోళ్ల నరసింహ ధనమ్మ సురేష్ పాల్గొన్నారు



## సర్పంచ్ దారిశెట్టి రాజేష్ ఆధ్వర్యంలో కరోనా బూస్టర్ డోస్

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 07 : కోరుట్ల మండలం మాదాపూర్ గ్రామంలో జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ లో 6%th,10th% అబ్బాయిలకి అమ్మాయిలకి కరోనా బూస్టర్ డోస్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పి ఏ ఎస్ ఎస్ చైర్మన్ గడ్డం ఆదిరెడ్డి, స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, మహమ్మద్ ఇమాం, ఏ ఎన్ ఎం రజిత,పాల్గొనడం జరిగింది



## అనారోగ్యంతో బాధపడుతున్న ఈదమ్మకు ఆర్థిక సహాయం

### ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 7 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల పరిధిలోని చేదురుపల్లి గ్రామానికి చెందిన కొమ్ము ఇదమ్మా పక్షవాతం వ్యాధితో బాధపడుతున్న ఇట్టి విషయాన్ని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి దృష్టికి తీసుకుని పొవడంతో ఆయన సమకూర్చిన 5,000 రూపాయలను మెడికల్ ఖర్చుల నిమిత్తం ఫౌండేషన్ సభ్యులు అందజేశారు కార్యక్రమంలో అంజయ్య, పోలె వెంకటేష్, రవి కృష్ణయ్య, పెద్దయ్య, చంద్రయ్య తో పాటు తదితరులు ఉన్నారు



## చుక్కాపూర్ ప్రైమరీ హై స్కూల్లో టిడిఎస్ వ్యాక్సిన్

### ఆమనగల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి, తలకొండపల్లి ఎస్సై వెంకటేష్

తలకొండపల్లి వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 7 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండల చుక్కాపూర్ గ్రామ పంచాయతీ ప్రైమరీ హై స్కూల్ లోని 10 సంవత్సరాల నుండి 16 సంవత్సరాలు ఉన్న విద్యార్థులకు పిడిఎస్ వ్యాక్సిన్ వైద్య సిబ్బంది తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమనగల్ మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి తలకొండపల్లి ఎస్సై వెంకటేష్ యాదవ్ తో కలిసి ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరి కిష్టమ్మ, యాదయ్య, బుజ్జయ్య, దశరథం, పర్వతాలు, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# నవంబర్ 26న అంబేద్కర్ పూలే బహిరంగ సభ

ఆమనగల్ వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 7 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో అంబేద్కర్ పూలే జ్ఞాన గ్రంథాలయ ఆఫీసులో జరిగిన అంబేద్కర్ పులే జ్ఞాన జాతరపై సమీక్ష సమావేశాన్ని ఎం డేవిడ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతరకు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లా మరియు మండలాల నుండి వచ్చినటువంటి అంబేద్కర్ పూలే వారసులకు మేధావులకు అభిమానులకు అంబేద్కర్ పూలే జాతరను విజయవంతం చేసినటువంటి వారికి పేరుపేరునా మా జాతర కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను ఈ సమావేశంలో జాతర కోఆర్డినేటర్ జి సుధాకర్ మాట్లాడుతూ అంబేద్కర్ పూలే మరియు మహనీయుల ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్ల తీసుకపోవడానికి ప్రతి ఒక్కరికి అర్థం అయ్యేటట్లు ఆటపాటల ద్వారా మరియు కరపత్రాల ద్వారా భారత రాజ్యాంగం రాజ్యాంగం పరిషత్తు ద్వారా 1949 సంవత్సరంలో నవంబర్ 26న ఆమోదం పొందిన రోజు కాబట్టి ఆరోజును పురస్కరించుకొని ప్రచార రతాన్ని కల్వకుర్తి తాలూకాలో ఆయా మండలాలలో ప్రచారాలు చేస్తూ నవంబర్ 26న కల్వకుర్తి పట్టణంలో బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుంది. ఇటీ సభను ప్రజాసంఘాలు కుల సంఘాలు, ఉద్యమకారులు ప్రజా సామాన్య సామ్యవాదులు ప్రజా ప్రతినిధులు ఈ సభను విజయవంతం చేయగలరని జ్ఞాన జాతర పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో



చింతలపల్లి సర్పంచ్ యాదయ్య. రాష్ట్ర నాయకులు గోరిగే వెంకటయ్య. కేజీ శంకర్. బిక్షపతి. వర్కాల శేఖర్. ఎంపిటిసి జోగు రమేష్. కొప్పు పుల్లయ్య. కృష్ణ. జగన్. తదితరులు పాల్గొన్నారు

## దనుర్వాతం నుండి పిల్లలను రక్షించుకునేందుకు టెటనస్ అండ్ డిస్తీరియా టీకాలను వేసే కార్యక్రమం విజయవంతం చేద్దాం హైదర్ నగర్ నార్నె శ్రీనివాసరావు

హైదర్ నగర్, వార్త మిర్రర్ నవంబర్ 07 : హైదర్ నగర్ డివిజన్ పరిధిలో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో దనుర్వాతం నుండి పిల్లలను రక్షించుకునేందుకు టెటనస్ అండ్ డిస్తీరియా టీకాలను 10 సంవత్సరాల నుంచి 16 సంవత్సరాల వయస్సు వారందరికీ వేసే కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, దనుర్వాతం నుండి పిల్లలను రక్షించుకునేందుకు టెటనస్ అండ్ డిస్తీరియా టీకాలను 10 సంవత్సరాల నుంచి 16 సంవత్సరాల వయస్సు వారందరికీ ఈ వ్యాక్సిన్ వేసే కార్యక్రమం విజయవంతం చేద్దాం మరియు ఈ నెల 7వ తేదీ నుంచి 19వ తేదీ వరకు అన్ని జిల్లాల్లోని పాటశాలల్లో చేపడుతున్నట్లు నార్నె శ్రీనివాసరావు తెలిపారు, ఈ కార్యక్రమంలో వైద్య శాఖ సిబ్బంది జ్యోతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంఛార్జి నాగేశ్వరి పాల్గొన్నారు.



## కడ్తాల్ మండలంలోని గ్రామాలను తండాలను పర్యటించిన ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

### విద్యా వైద్యం ఉపాధి సేవతో ముందు ఐక్యత ఫౌండేషన్

కడ్తాల్ వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 7 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలంలోని పల్లె చెలుకతాండ, సరికొండ గ్రామపంచాయతీలలో ఆయా గ్రామాల ప్రజల విజ్ఞప్తి మేరకు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా పల్లెచెలుక తండా ప్రజల కోరిక మేరకు తండాలోని మతృసాద్ దేవాలయ స్లాబ్ నిర్మాణానికి,సేవాలాల్ గుడి కి పెయింటింగ్ వేయడానికిబి , నిరుద్యోగ యువతకు కాంపిటేటివ్ ఎగ్జామ్స్ లైబ్రరీ బుక్స్, యువకులకు స్పోర్ట్స్ మెటీరియల్, ప్రతి ఇంటికి 20 లీటర్ల త్రాగు నీటి వాటర్ డబ్బా లు అందిస్తామని హామీ ఇచ్చారు. సరికొండ గ్రామ ప్రజల కోరిక దుర్గామాత గుడికి టైల్స్ బండలు, హై స్కూల్లో విద్యార్థులకు కంప్యూటర్ విజ్ఞానం కోసం సిస్టం, ప్రింటర్ ల్యాబ్ సౌకర్యం కోసం మైక్రోస్కోప్, స్పోర్ట్స్ మెటీరియల్ అందిస్తామని,గ్రామంలోని మహనీయుల విగ్రహాలకు గ్రిల్స్, పెయింటింగ్ వెయిస్తామని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యా వైద్యం ఉపాధి లక్ష్యంగా ఫౌండేషన్ సేవలు ని నిరంతరం కొనసాగుతాయని ప్రజలందరి సహకారంతో గ్రామాలను మరింతగా అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాములు గౌడ్, సర్పంచ్ లోకేష్ నాయక్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్ రెడ్డి ,ఉపసర్పంచ్



సీతారాం నాయక్,రమేష్ స్కూల్ చైర్మన్ భూపాల్,గుడి చైర్మన్ వెంకటయ్య, ఫౌండేషన్ సభ్యులు సురేష్ రెడ్డి, శ్రీరాములు, చంద్రశేఖర్,అప్కారి వెంకటేష్,కొండల్, జగన్,రమేష్ ,రమేష్ గౌడ్, మల్లయ్య,లింగం, నరేందర్, యాదయ్య, విజయ్ గ్రామస్థులు పాల్గొన్నారు

# ఎస్సీ రజకుల జన్మ హక్కు టిఆర్ఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక

**ఉచిత విద్యుత్ బిల్లుల బకాయిలు ప్రభుత్వం తక్షణమే చెల్లించాలి**

**పరిగి నియోజకవర్గ టిఆర్ఆర్ఎస్ నూతన కమిటీ నియామకాలు**

పరిగి, వార్త మిర్రర్ నవంబర్ 07 : వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం రాకంచర్ల లో 7-11-2022 ఆదివారం తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షులు చాకలి రవీందర్,జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూరు వెంకటేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక హాజరయ్యా గోపి రజక మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 33 జిల్లాలో రజకుల జీవన విధానంపై అధ్యాయనం చేసేందుకు జిల్లా కలెక్టర్ అధ్వర్యంలో ఒక కమిటీ వేసి ప్రభుత్వం నివేదిక తెప్పించుకుని రజక కులస్తులను ఎస్సీ జాబితాలోకి చేర్చే అంశాన్ని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని కోరారు, లేని పక్షంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల ద్వారా బుద్ధి చెబుతామని అన్నారు, నూతన కమిటీ నియామకంలో భాగంగా వికారాబాద్ జిల్లా గౌరవ అధ్యక్షులు సి.మొగులయ్య ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సి.అశోక్,కార్యదర్శిగా సి.మల్లేష్ , పరిగి నియోజకవర్గ అధ్యక్షులుగా సి.యాదయ్య ,ప్రధాన కార్యదర్శిగా సి. కృష్ణయ్య ,ఉపాధ్యక్షులుగా సి.బిచ్చన్న ,సి మల్లేష్, కార్యదర్శులుగా సి.ఆంజనేయులు, సి.నర్సింలు పూడూరు మండల అధ్యక్షులుగా సి. మహేందర్, ఉపాధ్యక్షులుగా సి. వీరన్న, ప్రధాన కార్యదర్శిగా శ్రీనయ్య లను నియమిస్తూ జిల్లా



అధ్యక్షులు సి.రవీందర్ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి యం. వెంకటేష్ వారికి నియామక పత్రాలు అందజేశారు ఈ సందర్భంగా నూతన సభ్యులు మాట్లాడుతూ మాపై నమ్మకంతో అప్పజెప్పిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తామని అన్నారు. జిల్లా కమిటీ నూతన సభ్యులకు హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సమావేశానికి హాజరైన వారిలో రాష్ట్ర కార్యదర్శి సి.నర్సింహులు, కాచిగూడ అధ్యక్షులు సి.వెంకటేష్, సి.కృష్ణ, సి.బాలరాజు,సి. బందయ్య సి.మొగులయ్య, సి.వెంకటేష్ తదితరులు హాజరయ్యారు.

# మునుగోడు ఉపఎన్నికలో విజయం సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి టపాసులు కాల్చి, స్వీట్స్ పంచిన దొడ్ల రామకృష్ణ గౌడ్

ఎల్లమ్మ బండ, వార్త మిర్రర్ నవంబర్ 07 : మునుగోడు ఉపఎన్నికల ఫలితాలలో బిఆర్ఎస్ (టిఆర్ఎస్) పార్టీ భారీ మెజారిటీతో విజయం సాధించిన శుభసందర్భంగా శేర్లింగంపల్లి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆరేకపూడి గాంధీ మరియు స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పిలుపుమేరకు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ ఎల్లమ్మ బండ గుడ్ విల్ హొటల్ చౌరస్తాలో బిఆర్ఎస్ (టిఆర్ఎస్) పార్టీ నాయకులతో కలిసి టపాసులు కాల్చి, స్వీట్స్ పంచి, కేసీఆర్ నాయకత్వం వర్ధిలాలి అంటూ ఆనందోత్సాహాలతో సంబరాలు జరుపుకోవడం జరిగింది. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, గౌరవ అధ్యక్షులు అనిల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు పాండుగౌడ్, ఉపాధ్యక్షులు చిన్నోళ్ల శ్రీనివాస్, షౌకత్ అలీ మున్నా, సమ్మద్, ఖాజా, పోశెట్టిగౌడ్, వాసుదేవరావు, రాములుగౌడ్, నరసింహులు, వెంకటేష్, మహిళా గౌరవ అధ్యక్షురాలు మధులత, దేవి, రేణుక, సురేఖ, మహేష్, కూర్మయ్య, హరీష్, భిక్షపతి, కరుణాకర్, మారుతి, సలీమ్, సతీష్ గౌడ్, రాము, శ్రీను తదితరులు పాల్గొన్నారు.





## ఎంబిబిఎస్ లో సీటు సాధించిన విద్యార్థిని సన్మానించిన జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ టాగూర్

వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 7 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం,ఇదంబండ తండా వాసులు మల్లేష్ సోదరుడు లక్ పతి నాయక్ కి ఎంబీబీఎస్ లో సీట్ వచ్చి కాలేజ్ లో జాయిన్ అయిన సందర్భంగా శాలువాతో సన్మానించి , బాలాజీ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంబీబీఎస్ చదువులకు ప్రతి సంవత్సరం 10,000 (పది వేలు) ఇస్తానని మాట ఇచ్చి ఈ సంవత్సరానికి 10,000 అతనికి ట్రస్ట్ తరపున ఇవ్వటం జరిగినది ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు



## మాజీ ఎంపీటీసీ సత్తయ్యను పరామర్శించిన రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి

మాడుగుల వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 7 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం మాడ్గుల నాగిళ్ళ మాజీ ఎంపీటీసీ సురమల్ల సత్తయ్య అనారోగ్యం తో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసు కున్న రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ అవేర్ సంజీవిని హాస్పిటల్ కీ వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్లతో ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు

## ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన టిఆర్ఎస్ నేత నీళ్ల లింగస్వామి గౌడ్



యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు లో టిఆర్ఎస్ గెలుపుకు కృషిచేసిన తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ని కలిసి గుడ్డి మల్కాపురం ఎంపీటీసీ పరిధిలో టిఆర్ఎస్ కు మెజార్టీ ఓట్లు సాధించిన కిషోర్ కుమార్ గారిని బొకేతో సత్కరించిన టిఆర్ఎస్ నేత నీళ్ల లింగస్వామి గౌడ్.



## మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని పలు సమస్యలపై కలిసిన జిల్లా ప్రజలు

శంభీపూర్, వార్త మిర్రర్ నవంబర్ 07 : మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని జిల్లా పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు శంభీపూర్ లోని కార్యాలయంలో సోమవారం కలిశారు సమస్యలను పరిష్కరించాలని కోరగా సానుకూలంగా స్పందించారు, అదే విధంగా మునుగోడు నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్ రెడ్డి గెలుపొందిన నేపథ్యంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అభిమానులు, కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



## మునుగోడు గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కేపి వివేకానంద్ కు సన్మానం

కుత్బుల్లాపూర్, వార్త మిర్రర్ నవంబర్ 07 : మునుగోడు ఉప ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధికి చెందిన ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు మరియు తంగడ పల్లి గ్రామంలోని 5, 6వ వార్డుల్లో ఇంఛార్జిలు సోమవారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ని తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.



## మున్సిపల్ అధికారులు తనిఖీ చేసి వారి వద్దనున్న ప్లాస్టిక్ ను స్వాదీనం చేసుకొని జరిమానాలు

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 07 : కోరుట్ల పట్టణంలో ఉన్న కిరాణా దుకాణాలు, ప్లాస్టిక్ ఏజెన్సీ లు మరియు ఇతర షాపులను మున్సిపల్ అధికారులు తనిఖీ చేసి వారి వద్దనున్న ప్లాస్టిక్ ను స్వాదీనం చేసుకొని జరిమానాలు విధించడం జరిగింది.గాంధీ రోడ్ లో ఉన్న ఒక ప్లాస్టిక్ ఏజెన్సీకి 10000 జరిమానా విధించడం జరిగింది. అంతేకాకుండా బట్ట సంచుల వాడకంపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్,హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్ మరియు జూనియర్ అసిస్టెంట్ ఆకు అంజయ్య మెప్మా Co శివ కుమార్ మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.



## ఘనంగా కామ్రేడ్ పల్లా కిష్టారెడ్డి రెడ్డి 38వ వర్ధంతి

దేవరకొండ నవంబర్ 07 వార్త మిర్రర్ : దేవరకొండ మండలం, పడమటిపల్లి సీపీఐ సీనియర్ నాయకులు (1959 నుండి1982 వరకు ఏకగ్రీవ సర్పంచ్) పడమటి పల్లి కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాతలో ఒకరు మాజీ గ్రామ శాఖ కార్యదర్శి అమరజీవి కామ్రేడ్ పల్లా కిష్టారెడ్డి రెడ్డి 38వ వర్ధంతి సందర్భంగా వారి స్మారక స్థూపానికి,చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ పల్లా నర్సింహారెడ్డి మాట్లాడుతు ఆయన సేవలు మరువలేను అని, కమ్యూనిస్టు పార్టీలో ఆయన ఒక కొత్త వరవడిని తీసుకొచ్చారని ఆయన అన్నారు. ఏకగ్రీవ సర్పంచిగా సిపిఐ కమ్యూనిస్టు పార్టీ లో పడమటపల్లి గ్రామానికి చెల్లిందని ఆయన అన్నారు..ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, గ్రామ శాఖ కార్యదర్శి పల్లా రంగా రెడ్డి,సర్పంచ్ కిన్నెరి యాదయ్య, మండల కార్యవర్గ సభ్యులు గంగిడి రాంరెడ్డి,వలమల్ల ఆంజనేయులు,జక్క మాధవ రెడ్డి, పల్లా సంజీవరెడ్డి, వార్డు సభ్యులు కాటం అంజమ్మ,పల్లె స్రవంతి శాఖ సహాయ కార్యదర్శి కాటం గోవర్ధన్, కడారి నర్సింహా,నాయకులు ఉడుత జంగయ్య, బొడ్డుపల్లి అర్జున్,దాసరి రాములు,కిన్నెర సంజీవ, కావాలి బలరాం,పల్లె కృష్ణయ్య,పుప్పాల వెంకటయ్య,పల్లె లాలమ్మ,పల్లె ప్రభాకర్,కడారి వెంకటయ్య,నూనె రమేష్,బొడ్డుపల్లి వెంకటయ్య,దేవమ్మ,లక్ష్మమ్మ, వెంకటమ్మ, రామస్వామి,ఎనిమల్ల సాయి, బచ్చుగాళ్ల కృష్ణయ్య,పుప్పాల తేజ పాల్గొన్నారు.

# ప్రతి వ్యక్తి సామాజిక బాధ్యత అలవర్చుకోవాలి

### కరస్పాండెంట్ వి రాజమహేందర్ రెడ్డి.. మధురంగా ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం

నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి వార్త మిర్రర్ 07/11 : తెలకపల్లి ప్రతి వ్యక్తి సామాజిక బాధ్యత అలవర్చుకోవాలని సి ఎల్ ఆర్ విద్యాసంస్థ కరస్పాండెంట్ వి రాజ మహేందర్ రెడ్డి అన్నారు సోమవారం మండల కేంద్రంలోని సి ఎల్ ఆర్ బి ఈ డి కళాశాల విద్యార్థులు డ్రామా ఆర్ట్ ఇన్ ఎడ్యుకేషన్ పాఠ్య ప్రణాళికలో భాగంగా ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు ఎన్నో రకాల తెలంగాణ వంటకాలు మధురంగా తయారుచేసి ప్రదర్శించారు ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ దశరథం సందర్శించి విద్యాసంస్థ యాజమాన్యం యొక్క చొరవను ప్రశంసించారు మన సాంప్రదాయాలు మర్చిపోకుండా విద్యార్థులచే ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు అనంతరం నైపుణ్యత ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం డాక్టర్ దశరథంను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ వి రాజ మహేందర్ రెడ్డి తో పాటు కమిటీ సభ్యులు రాజేందర్ రెడ్డి



అధ్యాపకులు వెంకటేశ్వర్లు ఉమాపతి రెడ్డి చంద్రకళ సందీప్ కుమార్ వెంకటేష్ శ్రీనివాసులు రవీందర్ ఛాత్రో ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# హుజూర్‌నగర్ మున్సిపాలిటీనీ ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాను



### హుజూర్ నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి

హుజూర్ నగర్ నవంబర్ 7 వార్త మిర్రర్ ప్రతినిధి : సోమవారం హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించి అనంతరం గాంధీ పార్కులో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన హుజూర్ నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మునుగోడు ప్రజల తీర్పు బిజెపి పార్టీకి బుద్ధి తెచ్చేలా ఉందని అన్నారు. వ్యక్తి ముఖ్యమా, అభివృద్ధి ముఖ్యమా అంటే అభివృద్ధి వైపే ప్రజలు చూశారు.ఉప ఎన్నికలు వచ్చిన తర్వాతనే హుజూర్ నగర్ లో అభివృద్ధి పరుగులు పెట్టిందని తెలిపారు.రానున్న రోజుల్లో కుడా సీఎం కేసీఆర్, మంత్రి జగదీష్ రెడ్డి సహకార సహాయ సహకారాలు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ గేల్లి అర్చన రవి వైస్ చైర్మన్ పట్టణ అధ్యక్షుడు చిట్యాల అమర్నాథ్ రెడ్డి కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వరరావు కౌన్సిలర్ మంగమ్మ ప్రజా ప్రతినిధులు టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# హుజూర్‌నగర్‌లో గౌట్ హైస్కూల్ మహాపడి పూజా కార్యక్రమంలో పాల్గొన్న పిల్లుట్ల రఘు

హుజూర్ నగర్ నవంబర్ 7 వార్త మిర్రర్ ప్రతినిధి : హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలోని గొట్టం సంజీవయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా పడి పూజా కార్యక్రమానికి హుజూర్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రతి గ్రామంలో బడి గుడి ఉండాలి అని అందరూ ప్రశాంతంగా జీవించాలి అని ఒక మంచి ఆలోచన తో ఉన్న ఏకైక వ్యక్తి ఓజో ఫౌండేషన్ అధినేత పిల్లుట్ల రఘు ని ఈ కార్యక్రమానికి ఆహ్వానించి వారికి ప్రత్యేక పూజలు చేయడం జరిగింది వారు పూజ అనంతరం విలేకరులతో మాట్లాడుతూ నేను అయ్యప్ప స్వామి మాల ధరించడం చాలా సంతోషంగా ఉంది రాబోయే రోజుల్లో అయ్యప్ప భక్తులందరికీ నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని మీ అందరి పైన అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా నన్ను ఆహ్వానించిన అయ్యప్ప భక్తులకు ముఖ్యంగా గొట్టం సంజీవయ్య కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు . ఈకార్యక్రమంలో ఓజో ఫౌండేషన్ నియోజకవర్గ ఇంచార్జ్ కుక్కల వెంకన్న సైదులు, శివశంకర్, నాగ, బొమ్మకంటి సైదులు, మహేందర్ రెడ్డి , వెంకటేష్ ,గోపీ నాగరాజు, అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు



# ఉద్యమ నాయకుడు గోలి శ్రీనివాస్ రెడ్డికి ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలి

### అది స్థానం గోలి శ్రీనివాస్ రెడ్డి సేవలను గుర్తించాలి

### ఉప సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు ఉపసర్పంచ్ గుమ్మకొండ రాజు



కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 7 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన తెరాస పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి కల్వకుర్తి నియోజకవర్గానికి చేసిన సేవలను గుర్తించి కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఒకసారి అవకాశం కల్పించాలని ఉప సర్పంచ్ గుమ్మకొండ రాజు విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. టిఆర్ఎస్ పార్టీ అధికారం చేపట్టిన నాటినుండి కల్వకుర్తి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు గోలి శ్రీనివాస్ రెడ్డి చేపట్టారు అని ఉప సర్పంచ్ గుమ్మకొండ రాజు అన్నారు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ ఉద్యమము నాటి నుంచి నేటి వరకు ఎలాంటి పదవి ఆశించకుండా టిఆర్ఎస్ పార్టీకి ప్రజలకు గోలి శ్రీనివాస్ రెడ్డి చేసిన సేవలు మరువలేనివి అని గుమ్మకొండ రాజు అన్నారు కల్వకుర్తి నియోజకవర్గంలో మొట్టమొదటగా పేద ప్రజలను ఆదుకోవడం కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు. కరోనా కష్టకాలంలో పేద ప్రజల ఆపద్బాంధవుడుగా శ్రమించి తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కరోనా కష్టకాలంలో ప్రజలకు సేవలు అందించాడు, ఎవరైనా నిరుపేద ప్రజలు అనారోగ్య కారణాలవల్ల ఆసుపత్రిలో చేరితే వారిని పరామర్శించి తన వంతుగా సహాయ సహకారాలు అందించేవాడు. నియోజకవర్గ యువత క్రీడల్లో రాణించాలని క్రీడల్లో వారి నైపుణ్యం గుర్తించి టోర్నమెంట్లో నిర్వహించడం, క్రికెట్, వాలీబాల్ కిట్లు అందించి యువ క్రీడాకారులను ఎంతగానో ప్రోత్సహిస్తున్నారు. టిఆర్ఎస్ పార్టీ పటిష్టం చేయడం కోసం కల్వకుర్తి నియోజకవర్గంలో ఎంతగానో శ్రమించారు. ఏ పదవిలేని ఉద్యమ నేతగా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు అని గోలి శ్రీనివాస్ రెడ్డి అని ఉప సర్పంచ్ గుమ్మకొండ రాజు అన్నారు టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి తేవడం గోలీ శ్రీనివాస్ రెడ్డి లక్ష్యంగా గ్రామ గ్రామాన కమిటీలు వేసి టిఆర్ఎస్ పార్టీ జెండా రెపరెపలాడేలా ఎంతగానో కృషి చేశారు. పేద ప్రజల కోసం విద్య, వైద్యం ప్రజలకు అందేలా తన వంతు కృషి చేశారు. టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి చేసిన సేవలను అధిష్టానం గుర్తించి 2023లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో గోలి శ్రీనివాస్ రెడ్డికి ఎమ్మెల్యే టికెట్ కేటాయించి గోలి శ్రీనివాస్ రెడ్డి సేవలకు తగిన ఫలితం ఇవ్వాలని టిఆర్ఎస్ పార్టీ అధిష్టానాన్ని జిల్లెల్ల ఉప సర్పంచ్ గుమ్మకొండ రాజు కోరారు. పేద ప్రజలకు సేవ చేయాలనే దృఢ సంకల్పంతో రాజకీయాల్లో ముందుకు సాగుతున్నారని, ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే పేద ప్రజల కోసం వారి బాగోగుల కోసం రైతుల కోసం ఎంతగానో సహకరిస్తారని, వారి సేవలకు ప్రతిఫలంగా అధిష్టానం గుర్తించి, టిఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం ఎంతగానో కృషిచేసిన టిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డికి న్యాయం చేయాలని కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలి అని ఉప సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు ఉప సర్పంచ్ గుమ్మకొండ రాజు అన్నారు

# అభాగ్యులకు అండగా... ఆర్థిక భరోసాగా సీఎం సహాయనిధి

### పేద ప్రజల చెంతకు కార్పొరేట్ వైద్యం సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలి: టిఆర్ఎస్ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

దేవరకొండ నవంబర్ 07 వార్త మిర్రర్ : అభాగ్యులకు అండగా...ఆర్థిక భరోసా గా సీఎం సహాయ నిధి అని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవరకొండ నియోజకవర్గానికి చెందిన 93మంది సీఎం సహాయ నిధి నుంచి మంజూరు అయిన రూ.27.90లక్షల చెక్కులను బాధితులకు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.....పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేయడం జరిగింది అని ఆయన గుర్తు చేశారు.సీఎం సహాయ నిధి పేద ప్రజలకు వెలుగులు నింపుతుంది అన్ని అన్నారు.ఆపదలో సీఎం సహాయ నీది ఆపద్బందువునిగ అదుకుంటుంది అని ఆయన తెలిపారు మానవతా దృక్పథంతో సీఎం కేసీఆర్ దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నారని అన్నారు వైద్య చికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు ఈఫండ్ ఆసరాగా నిలుస్తుంది,బాధితులు అవసరమైన సమయంలలో సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినిమ్షెగ పర్చుకొవాలి అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో రైతు బంధు అధ్యక్షుడు శిరందాసు



కృష్ణయ్య, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హన్మంత్ వెంకటేష్ గౌడ్,జడ్పీటీసీ కేతవత్ బాలు,వైస్ చైర్మన్ రహత్ అలీ,టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పున్న వెంకటేశ్వర్లు,మండల అధ్యక్షుడు లోకసాని తిరపతయ్య, టిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు,వైస్ ఎంపీపీ అర్వపల్లి నర్సింహ,పొన్నబోయిన సైదులు,బోడ్డుపల్లి కృష్ణ,పల్స వెంకటయ్య,కుంభం నరేష్,కో-అప్షన్ సభ్యులు పాషా,కిషన్,బావోజి,రవి,తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత

రంగారెడ్డి జిల్లా హస్తినాపురం వార్త మిర్రర్ నవంబర్ 07 : మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లాలగూడ కు చెందిన మల్లేష్ కి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన 60000 వేల రూపాయల చెక్కును తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ టిఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి కార్పొరేటర్ బైగల బాలమణి టిఆర్ఎస్ నాయకులు నగేష్ లక్ష్మిమన్ సిధాల అంజయ్య పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి బాలరాజ్ ఓంకార్ తదితరులు పాల్గొన్నారు



## గంజాయి 300 గ్రాములు పట్టివేత



హుజూర్ నగర్ నవంబర్ 7 వార్త మిర్రర్ ప్రతినిధి : మట్టంపల్లి రోడ్డులో ఒక వ్యక్తి నుండి గంజాయి పట్టివేత హుజూర్ నగర్ పట్టణంలో గోవిందపురం కు చెందిన కాళ్ళతెరిపి గోపి తండ్రి నర్సయ్య, 25 సం"లు అను వ్యక్తి నుండి 300 గ్రాముల గంజాయిని మట్టంపల్లి రోడ్ దగ్గర స్వాధీనం చేసుకోవటం జరిగినది. ఇతను దద్దనాలచెరువు కు చెందిన పరిమి ప్రభు ప్రభుజి తండ్రి ఆనందరావు అను వ్యక్తిదగ్గర 2000 వేల రూపాయలు కొనుగోలు చేయటం జరిగినది. ప్రభు పరారీలో ఉన్నారు. హుజూర్ నగర్ ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు



## పోలీసు కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు షూ టీ షర్ట్స్ మెటీరియల్స్ అందజేసిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఎగ్జిక్యూటివ్ నెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 7 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని 80 మంది పోలీసు కానిస్టేబుల్ ప్రిలిమినరీ ఎగ్జామ్లో ఉత్తీర్ణైన యువతి, యువకులకు షూ మరియు టీ షర్టు మెటీరియల్స్ అందజేసిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.యువతి,యువకులు పోలీసు అభ్యర్థులుగా విజయం సాధించాలని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు కార్యక్రమంలో కల్వకుర్తి సి ఐ సైదులు,ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి,సురేష్ రెడ్డి,నవీన్ కుమార్,కృష్ణ,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు చంద్రశేఖర్. కొండల్. జగన్. ఆప్కార్ వెంకటేష్. రమేష్ నాయక్. శ్రీపతి రాజు,గణేష్,హసన్,షఫీ,శేఖర్,శివకృష్ణ, శ్రీను నాయక్,తదితరులు పాల్గొన్నారు.



## కల్లూరి శ్రీపతి రెడ్డి కుటుంబ సభ్యులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి.


యాదాద్రి వార్త మిర్రర్ : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన కల్లూరి శ్రీపతి రెడ్డి విషయం తెలుసుకొని ఎంపీ కొమరెడ్డి వెంకట్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి తక్షణ సాయంగా లక్ష రూపాయలు అందజేసి వారి కుటుంబ సభ్యులకు మనోధర్యం కల్పించి వారికి అండగా ఉంటానని వారికి ధైర్యం చెప్పారు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఆలేరు కాంగ్రెస్ నాయకులు బిర్ల ఐలయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు



## వృత్తి నైపుణ్య కళాకారుల ఆధ్వర్యంలో కుండలను తయారు చేసిన రాహుల్ గాంధీ

యాదాద్రి వార్త మిర్రర్ : భారత్ జోడో యాత్రలో భాగంగా మాజీ ఎమ్మెల్సీ ఏఐసీసీ సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సహకారంతో తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం సౌజన్యంతో తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం రాజకీయ విభాగం అధ్యక్షులు కొత్తపెల్లి రమేష్ ప్రజాపతి. ఆధ్వర్యంలో వృత్తి నైపుణ్య కళాకారుడు చెలిమెల భాను చందర్ ప్రజాపతి. నారాయణఖేడ్ లో రాహుల్ గాంధి చే సారిపై కుండలను గురిగిలను, ప్రమిదలను తాయారు చేయించారు, రాహుల్ గాంధీ మన కుల వృత్తి నైపున్యతను చూసి మంత్రముగ్ధులయ్యారు, బానుచందర్ ని అభినందించారు కులవృత్తులు అంటే నాకు ఎంతో ఇష్టం అన్నారు ఈ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు

## రైతు బసవయ్యకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలి



చిట్యాల వార్త మిర్రర్: చిట్యాల మండలం వేలిమినేడు గ్రామంలో ఎల్లంల బసవయ్య వ్యవసాయ బావి వద్ద కుక్కలు దూడల పై దాడి చేసి చంపేశాయి గ్రామంలో విచ్చల విడిగా కుక్క లు తిరుగుతున్నాయి అనేక సార్లు చాలామందిపై కుక్కలు దాడి చేశాయి వాటి నివారణకు చర్యలు చేపట్టవలసింది గా జిల్లా కలెక్టర్ కి వినతి నీ స్థానిక సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు మల్లం మహేష్ అందించారు అలాగే నష్టపోయిన రైతుకు నష్టపరిహారం అందించాలని మల్లం మహేష్ కోరాడు

## పొలె బాలయ్య మృతి చాలా బాధాకరం కేతావత్ భీల్యా నాయక్



చింతపల్లి నవంబర్ 07 వార్త మిర్రర్ : చింతపల్లి మండలంలో పికే మల్లెపల్లి గ్రామానికి చెందిన మాజి సర్పంచ్ పొలె పెద్దయ్య తండ్రి బాలయ్య మరణించారు. విషయాన్ని స్థానికుల ద్వారా తెలుసుకున్నా టీపీసీసీ మెంబర్ కేతావత్ భీల్యా నాయక్ ఆయన గ్రామాన్ని సందర్శించి నివాళులర్పించారు...అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా బీల్యా నాయక్ మాట్లాడుతూ బాలయ్య మంచితనాన్ని కొనియాడారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అమర్నాథ్ గౌడ్, భాజాపా నాయకులు దావా శ్రీనివాస్,కుందెలు రామస్వామి, జైపాల్ నాయక్,పొలె మైపయ్య, నర్సింహ,లాలయ్య, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన రోడ్లపై ఉన్న షాపింగ్ మాల్స్ వద్ద బాణా పంచ కాల్చిన పట్టించుకోని అధికారులు



మిర్యాలగూడ వార్త మిర్రర్ : నల్గొండ జిల్లాలోని మిర్యాలగూడ పట్టణ ప్రాంతం వాణిజపరంగా అభివృద్ధి చెందటంతో దేశంలోనే ప్రముఖ షాపింగ్ మాల్స్ సాగర్ రోడ్డు లోని హనుమాన్ పేట లో భారీ స్థాయిలో నెలకొల్పడం జరిగింది. సోమవారం కార్తీక దీపోత్సవ సందర్భంగా మాల్స్ వారు కొనుగోలు దారులను ఆకర్షించడం కోసం మాల్స్ ముందు దీపారాధన నిర్వహిస్తూ ప్రధాన రోడ్లపై బాణాపంచ కాల్చడంతో ఈ రోడ్డు నుండి ప్రయాణం చేసే వాహనాలను షాపింగ్ మాల్స్ యాజమాన్యం బలవంతంగా రోడ్లపై ఆపివేస్తూ కకర్స్ ను కాల్చారు. నిత్యం ప్రతి సాయంత్రం వేళలో ఈ రోడ్డులో నిబంధనలు అతిక్రమిస్తూ తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ఈ షాపింగ్ మాల్స్ పై పోలీసు అధికారులు ఎటువంటి చర్య తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందని, పట్టణంలో వివిధ ప్రాంతాల్లో పోలీసులు వాహనాలను నిత్యం తనిఖీ చేస్తూ ఉన్న హనుమాన్ పేట్ లో ఉన్న షాపింగ్ మాల్స్ వారు ఏమి చేసినా పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని పట్టణ ప్రజలు ఆశ్చర్య వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలు అన్ని వ్యాపార సముదాయాలకు వర్తిస్తాయి కానీ ఈ షాపింగ్ మాల్స్ ముందు అధికారులు ఏ చర్యలు చేపట్ట పోవడంతో ప్రజలు అసహనానికి గురవుతున్నారు. కావున జిల్లా పోలీసు అధికారులు హనుమాన్ పేట్ రోడ్డులో గల షాపింగ్ మాల్స్ వద్ద ప్రధాన రోడ్లపై ఆక్రమణలు తొలగించాలని జిల్లా అధికారులను పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## ఉమ్మడి నల్లగొండ జిల్లాలో జరిగిన మూడు ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థులు ఘన విజయం

### ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద సంబురాలు పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్



దేవరకొండ నవంబర్ 07 వార్త మిర్రర్: ఉమ్మడి నల్లగొండ జిల్లాలో జరిగిన మూడు ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థులు ఘన విజయం సాధించారని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద టీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సంబురాలు జరుపుకున్నాయి. ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మునుగోడు నియోజకవర్గ ప్రజలు తమ ప్రాంత అభివృద్ధి కేసీఆర్ సర్కార్ తోనే సాధ్యమని భావించి టీఆర్ ఎస్ కు పట్టం కట్టారని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 అసెంబ్లీ స్థానాలకుగానూ 12 స్థానాల్లో గులాబీ జెండాలు రెపరెపలాడుతున్నాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతు బంధు అధ్యక్షుడు శిరందాసు కృష్ణయ్య, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హన్మంత్ వెంకటేష్ గౌడ్,జడ్పీటీసీ కేతవత్ బాలు,వైస్ చైర్మన్ రహత్ అలీ,టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పున్న వెంకటేశ్వర్లు,మండల అధ్యక్షుడు లోకసాని తిరపతయ్య, టిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు,వైస్ ఎంపీపీ అర్వపల్లి నర్సింహ,పొన్నబోయిన సైదులు,బోడ్డుపల్లి కృష్ణ,పల్స వెంకటయ్య, కుంభం నరేష్,కో-అప్షన్ సభ్యులు పాషా,కిషన్,బావోజి,రవి,తదితరులు పాల్గొన్నారు...

## పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ ని విడుదల చేయాలి: ఎస్ఎఫ్ఐ




దేవరకొండ నవంబర్ 07 వార్త మిర్రర్ :: భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ ఎఫ్ ఐ) ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలికల) లో సభ్యత్వం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రామావత్ లక్ష్మణ్ బుడిగవెంకటేష్ మాట్లాడుతూ.... పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్,ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్తంగా గత రెండు సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లు,ఫీజు ప్రియంబర్స్మెంట్ నీ ప్రభుత్వం విడుదల చేయడం లేదని దీని ద్వారా విద్యార్థులు ఫీజులు కట్టలేని పరిస్థితిలో విద్యార్థులు ఉన్నారని, ప్రైవేటు కళాశాలలో విద్యార్థుల దగ్గర నుండి నేరుగా ఫీజులు వసూలు చేస్తున్నారని అంతేకాకుండా ప్రభుత్వ కళాశాలలో కూడా ఈ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల కాకపోవడం ద్వారా విద్యార్థుల్లో దగ్గర్నుండి డబ్బులు వసూలు చేస్తూ విద్యార్థులను తీవ్రంగా ఇబ్బంది గురి చేస్తున్నారని వారు అన్నారు,సకాలంలో స్కాలర్షిప్ ఫీజు,రీయింబర్స్మెంట్ రాకపోవడమే కారణంగా ఇలాంటి ఇబ్బందులకు విద్యార్థులు గురవుతున్నారని మరియు ప్రభుత్వ ప్రైవేట్ జూనియర్ కళాశాలలో ఇప్పటివరకు స్కాలర్షిప్లు విడుదల చేయకపోవడం సిగ్గుచేటని అనేక మంది విద్యార్థులు ఫీజులు కట్టలేని పరిస్థితిలోనే ఉన్నారని,వారి వద్ద ఇలా ఫీజులు వసూలు చేయడం ద్వారా వాళ్ళు చదువుకు దూరం అవుతున్నారని, ఫీజులు కట్టలేని పరిస్థితిలో ఉన్నారు కాబట్టే వారు ప్రభుత్వం నుండి వచ్చే స్కాలర్షిప్ ల మీదనే చదువుకునే విద్యార్థులు అనేకమంది ఉన్నారని వారికి స్కాలర్షిప్లు ,ఫీజు రీయింబర్స్మెంట్ సకాలంలో విడుదల చేయకపోవడం ద్వారా వారి చదువులకు నష్టం జరుగుతుందని వారు తెలియజేశారు, ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడాన్ని ఆసరాగా తీసుకొని విద్యార్థుల వద్ద ఆర్థికంగా ఫీజుల పేరిట దండుకుంటున్నారు అని వారు అన్నారు కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ ,స్కాలర్షిప్స్ ని సకాలంలో విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు లేకపోతే జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు దున్న రవి,పెరిక చింటూ,రాము, మంజుల ,శ్రీజ ,రమణ,వేద తదితరులు పాల్గొన్నారు..

# జర్నలిస్టుల సంక్షేమమే టీయూడబ్ల్యూజే జెండా ఎజెండా : రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.విరాహత్ అలీ

### తమకు ఎలాంటి రాజకీయాలు లేవని, పోరాటాలే తమ ఊపిరి, జర్నలిస్టుల సంక్షేమమే జెండా, ఎజెండా

### తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. విరాహత్ అలీ



కుత్బుల్లాపూర్, వార్త మిర్రర్ నవంబర్ 07 : సోమవారం నాడు ఆబిడ్స్ లోని మీడియా ప్లస్ హాలులో జరిగిన హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్(హెచ్ యూ జే) ద్వితీయ మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. 65ఏండ్ల సుదీర్ఘ పోరాటాల చరిత్ర కలిగి ఉన్న తమ సంఘం నాటి నుండి నేటి వరకు నైతిక విలువలకు కట్టుబడి జర్నలిస్టుల సంక్షేమం కోసం రాజీలేని పోరాటాలు చేస్తూ ప్రొఫెషనల్ ట్రేడ్ యూనియన్ గా వేలాది జర్నలిస్టుల విశ్వాసాన్ని చూరగొంటుందని విరాహత్ అన్నారు. ఇవ్వాళ జర్నలిస్టులు పొందుతున్న సౌకర్యాలన్నీ తమ సంఘం పోరాటాల ఫలితంగా సాధించినవేనన్నారు. కొన్ని శక్తులు వారి స్వప్రయోజనాల కోసం జర్నలిస్టుల ఐక్యతను విచ్చిన్నం చేస్తూ, జర్నలిజం వృత్తికి ఉన్న గౌరవాన్ని పాలకులకు తాకట్టుపెట్టడం సహించారనిదన్నారు. అలాంటి వైఖరిని నిరసిస్తూ రాష్ట్రంలో వేలాది మంది జర్నలిస్టులు పోరాట పటిమ కలిగివున్న టీయూడబ్ల్యూజే – ఐజేయును ఆదరిస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. విశిష్ట అతిథిగా హాజరైన ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్(ఐజేయూ) జాతీయ కార్యదర్శి వై.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో టీయూడబ్ల్యూజే, దేశంలో ఐజేయూ సంఘాలు జర్నలిస్టుల హక్కుల సాధన, మీడియా పరిరక్షణ కోసం ఎనలేని పోరాటాలు చేస్తున్నట్లు చెప్పారు. టీయూడబ్ల్యూజేకు గుండెకాయ లాంటి హెచ్.యూ.జేకి గొప్ప చరిత్ర వుందని, ఎందరో పాత్రికేయ దిగ్గజాలు, జాతీయ, రాష్ట్ర సంఘాల్లో ప్రధాన భూమిక పోషిస్తున్న నాయకులు హెచ్.యు.జే నుండి పుట్టుకొచ్చిన వారేనని నరేందర్ రెడ్డి అన్నారు. హెచ్.యు.జే అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మాజీ సభ్యులు ఎం.ఏ.మాజీద్, ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యులు కే.సత్యనారాయణ, తెలంగాణ రాష్ట్ర చిన్న, మధ్యతరగతి పత్రికలు మరియు మేగజైన్స్ అసోసియేషన్ అధ్యక్షులు యూసుఫ్ బాబు, ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, టీయూడబ్ల్యూజే ఉప ప్రధాన కార్యదర్శి విష్ణుదాస్ శ్రీకాంత్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు, రాష్ట్ర నాయకులు ఏ.రాజేష్, టి.కోటిరెడ్డి, కిరణ్, వెలజల చంద్రశేఖర్, వరకాల యాదగిరి, హాబీబ్ జిలానీ, అయిలు రమేష్, బి.స్వామి, రాములు, హెచ్.యు.జే ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారులు రాంచందర్ తదితరులు పాల్గొనగా, హెచ్.యు.జే కార్యదర్శి శిగా శంకర్ గౌడ్ తన నివేదికను సభలో ప్రవేశపెట్టారు.



### మహాసభ తీర్మానాలు

జర్నలిస్టుల ప్రధాన సమస్యలపై హెచ్.యు.జే మహాసభ చర్చించి 5 తీర్మానాలను ప్రవేశపెట్టి ఆమోదించింది.జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఉచిత విద్యను అందించాలని, జర్నలిస్టుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని వెంటనే హెల్త్ కార్డులు అమలయ్యేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, ఇతర రాష్ట్రాల మాదిరిగా తెలంగాణ రాష్ట్రంలో రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని, జర్నలిసులందరికీ ఇంటి స్థలాలు, ఇండ్లు మంజూరీ చేయాలని మహాసభ డిమాండ్ చేసింది.

### హెచ్.యూ.జే అధ్యక్ష, కార్యదర్శులుగా శంకర్ గౌడ్, షౌకత్

దాదాపు 250మంది జర్నలిస్టుల సమక్షంలో జరిగిన హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్(హెచ్.యు.జే) నూతన కార్యవర్గ ఎన్నికలో అధ్యక్షులుగా శిగా శంకర్ గౌడ్, కార్యదర్శిగా అబ్దుల్ హమీద్ షౌకత్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షులుగా వి.వెంకటాచారీ, నాయీమ్ వజహత్ , వి.లక్ష్మణ్ యాదవ్, అక్తర్ హుసేన్, జే.పీ.చారీ, సహాయ కార్యదర్శులుగా కె.మహేందర్ రెడ్డి, ఆదీల్ అహ్మద్, ఎన్. మల్లికార్జున్ రెడ్డి, కే. సంతోష్ కుమార్, షేక్ రఫియుద్దీన్, కోశాధికారిగా కే.శ్రవణ్ కుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఇబ్రహీం అలీ, సాంస్కృతిక కార్యదర్శిగా అమరేశ్వర్ రెడ్డిలు ఎన్నికయ్యారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా ఎన్.శ్రీనివాస్ రెడ్డి, టి.నాగరాజు గుప్త, సాజిదా బేగం, గౌస్ మోహియుద్దీన్, బి.వెంకటయ్య, హుసేని ఇక్బాల్, ప్రతిభా దేవి, కే. మల్లేష్, మహ్మద్ సుల్తాన్, ముత్యాల శ్రీనివాస్, పి.శ్రీనివాస్ రెడ్డి, సి.గిరిబాబు, వి.సాయిరాం, సి.హెచ్.పవన్, బి.భారతా చారీ, ప్రకాష్, మహ్మద్ జవేద్ అలీఖాన్లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం.మల్లయ్య ప్రకటించారు.



## ఘనంగా బీసీ నాయకుడు గుంజ కృష్ణయ్య ప్రధమ వర్ధంతి

దేవరకొండ నవంబర్ 07 వార్త మిర్రర్ : దేవరకొండ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం నాడు కార్యవర్గం సమావేశం ఏర్పాటు చేశారు... ఈ సమావేశంలో భాగంగా రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ బీసీ నాయకుడు గుంజ కృష్ణయ్య ప్రధమ వర్ధంతి సందర్బంగా వారి చిత్రపటానికి వారి శ్రీమతి గుంజ సుమాల పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంకం చంద్ర మౌళి మాట్లాడుతూ వారి పవిత్రఆత్మకు శాంతి చేకూరాలని ఆయన ప్రార్ధించారు.. గుంజ కృష్ణయ్య గొప్ప అభ్యుదయ వారి సంఘ సేవకర్త అని అయన పేర్కొన్నారు... వారు చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ వారి కుటుంబ సభ్యులతో పంచుకున్నారు... ఈ కార్యక్ర మంలో సంఘం అధ్యక్షుడు,కార్యదర్శి తాడిశెట్టి నరసింహ, మిత్రులు శ్రేయోభిలాషులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఎల్లమ్మబండ ఎన్టీఆర్ నగర్లోని శ్రీ కాశీ విశ్వేశ్వర దేవాలయంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన దొడ్ల రామకృష్ణగౌడ్

ఎల్లమ్మబండ, వార్త మిర్రర్ నవంబర్ 07 : కార్తీక పౌర్ణమి సందర్భంగా 124 డివిజన్ ఎల్లమ్మబండ ఎన్టీఆర్ నగర్లోని శ్రీ కాశీ విశ్వేశ్వర దేవాలయంలో శేర్లింగంపల్లి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆరేకపూడి గాంధీ మరియు స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పేర్ల మీద ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు అన్నప్రసాదాలను అందించడం జరిగింది, కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు అనిల్ రెడ్డి, హరిప్రసాద్, ఆలయకమిటీ ప్రెసిడెంట్ రామకృష్ణ, నాగరాజు, ఆదర్శ్, రాజు, ఆలయకమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.



## సీఎం కెసిఆర్ తో సమీక్షా సమావేశంలో బొల్ల శివశంకర్

యాదాద్రి వార్త మిర్రర్ : ప్రగతి భవన్ లో ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నీ కలవడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా మంత్రి జగదీశ్వర్ రెడ్డి మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్యే లు పాల్గొన్నారు



## సుభాష్ నగర్ 130 డివిజన్ లో అన్ని సౌకర్యాలను కల్పించే బాద్యత నాది మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి

సుభాష్ నగర్, వార్త మిర్రర్ నవంబర్ 07 : సుందర్ నగర్ లో సోమవారం నూతనంగా వేసిన సిమెంట్ రోడ్లను రిబ్బన్ కట్ చేసిన మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి అనంతరం మాట్లాడుతూ డివిజన్లో అన్ని సౌకర్యాలు కల్పించే బాధ్యత నాది అని, ఏ సమస్య ఉన్న డివిజన్లోని ప్రజలందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అన్నారు, ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## హమాలి కార్మికుడు ఆటో బోర్లాపడి మృతి

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 07 : జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణం లో బీహార్ కు చెందిన వ్యక్తి హమాలి కార్మికుడు కోరుట్ల పట్టణంలో వేములవాడ రోడ్డున కేదార్ గార్డెన్ వద్ద దమ్మన్నపేట్ నుండి కోరుట్లకు వస్తుండగా ఆటో బోర్లాపడి మరణించాడు ఇట్టి వ్యక్తికి ఎవరు లేకపోవడంతోఇట్టి అనాధ వ్యక్తి కి స్వంత ఖర్చులతో అంత్యక్రియలు కౌన్సిలర్ మరియు లారీ ఓనర్ అసోషియేషన్ అధ్యక్షుడు అన్వర్ భాయ్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు చేయనైనది

## సంస్థాన్ ఓటరు మహాసేయులందరికీ ధన్యవాదాలు.

### బిజెపి నేత ఉప్పల లింగస్వామి



యాదాద్రి వార్త మిర్రర్ : నారాయణపూర్ ప్రజలకు నమస్కారాలు మమ్మల్ని మా పార్టీని నమ్మి బిజెపి పార్టీకి ఓట్లు వేసి నారాయణపురం లో మమ్ముల్ని తలెత్తుకునేలా చేసిన ఓటర్ మహాశయులకు అభినందనలు తెలియజేస్తున్నాం మీ సహకారం ఎప్పుడూ మర్చిపోలేము కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రజల్లో గెలిచాడు ప్రభుత్వ కుట్రలతో ఎన్నికల్లో ఓడిపోవచ్చు. మీరు మాకు మా పార్టీకి అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం మీ ఉప్పల లింగస్వామి.

## గురునానక్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ క్యాంపస్ కి ఎక్సులనేషన్ ఇవ్వాలని జె ఎన్ టి యు హెచ్ ఆదేశం




ఇబ్రహీం పట్టణం వార్త మిర్రర్ : టి ఏ ఎఫ్ ఆర్ సి ఇచ్చిన ఫీజు కంటే అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని,డొనేషన్ పేరుతో వసూలు చేస్తున్నారనీ, విద్యార్థుల సర్టిఫికెట్స్ హోల్డింగ్ చేశారని 01-11-2022 నాడు వైస్ చాన్సలర్ కి,రిజిస్ట్రార్ గారికి పిర్యాదు చేయడం జరిగింది. స్పందించిన జే ఎన్ టి యు హెచ్ యూనివర్సిటీ అధికారులు అట్టి విషయం పై టి ఏ ఎఫ్ ఆర్ సి మరియు రాష్ట్ర ప్రభుత్వం 2019-22 లో ఇచ్చిన జి ఓ ప్రకారం కంటే అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, దీనిపైన కాలేజ్ కచ్చితమైన చర్యలు తీసుకోవాలనీ, వారంలోగా ఎలాంటి చర్యలు తీసుకున్నారో పూర్తి వివరాలతో యూనివర్సిటీకి పంపాలని ఆదేశిస్తూ,అదే వివరాలు పిర్యాదు దారుడు సంతోష్ కుమార్ కి ఇవ్వాలని యూనివర్సిటీ ఇచ్చిన లెటర్ లో పొందుపరచడం జరిగింది. యూనివర్సిటీ అధికారులు స్పందించినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నాను. విద్యార్థి కి న్యాయం జరిగేలే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. అదే విధంగా ఇదే కాలేజిలో విద్యార్థి వంశీ ఘటన పై పిర్యాదు చేయడం జరిగింది. తెలంగాణ స్కూల్స్ టెక్నికల్ కాలేజెస్ ఎంప్లాయీస్ అసోసియేషన్



## డాక్టర్ భీంరాం బాబాసాహెబ్ అంబేద్కర్ అల్లూరి సీతారామరాజు విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

కడ్తాల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 7 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం లోని సరికొండ గ్రామం లో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.అందులో భాగంగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అల్లూరి సీతారామరాజు విగ్రహాలకి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి. ఐక్యత ఫౌండేషన్ సభ్యులు చంద్రశేఖర్. కొండల్. రమేష్ నాయక్. జగన్. ఆప్కార్ వెంకటేష్. తదితరులు పాల్గొన్నారు

# ఇంట్లో ఎంత పుత్తడి ఉండొచ్చు




బంగారం.. దీని విలువ ఒక్కటే కాలంతో సమానంగా పెరుగుతూ వస్తున్నది. భౌతిక రూపం దగ్గర్నుంచి బాండ్లు, డిజిటల్, ఎస్‌జీబీలు ఏదైనాసరే పుత్తడి కొనుగోలుకున్న ప్రత్యేకతే వేరు. ముఖ్యంగా పండుగ రోజుల్లో పసిడి కొనుగోలు శుభప్రదంగా భావిస్తారు భారతీయులంతా. అయితే గోల్డ్ ఏ రూపంలో ఉన్నా దాని నిల్వకు మాత్రం కొన్ని నిబంధనలు, పరిమితులు, పన్నులు ఉన్నాయి. ఎందుకంటే మ్యూచువల్ ఫండ్స్, సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (సిప్), స్టాక్ మార్కెట్లు కాకుండా ఇప్పుడు బంగారంపైనా పెట్టుబడులు పెరిగిపోయాయి మరి.

డిజిటల్ గోల్డ్ భౌతిక బంగారంతో పోల్చితే డిజిటల్ గోల్డ్ అనేది ఎప్పటికీ ఉత్తమ పెట్టుబడిగానే భావించవచ్చు. %శ్రీ%డిజిటల్ గోల్డ్‌లో మదుపు చేసేటప్పుడు కొన్న ధరపై జీఎస్టీని మాత్రమే చెల్లిస్తాం. ఇక ఇతరత్రా చిన్నచిన్న చార్జీలు మీ పెట్టుబడి తీరుపై ఆధారపడి ఉంటాయి. డిజిటల్ గోల్డ్‌ను ఎంతైనా కొనుగోలు చేయవచ్చు. అయితే ఒక్కరోజులో రూ.2 లక్షలకు మించి కొనరాదు. కొనుగోలు చేసిన మూడేండ్లలోపు డిజిటల్ గోల్డ్‌ను అమ్మితే వచ్చే ఆదాయంపై నేరుగా ఎటువంటి పన్నుండదు. కొన్న మూడేండ్ల తర్వాత డిజిటల్ గోల్డ్‌ను అమ్మేస్తే దీర్ఘకాలిక మూలధన లాభాల పన్ను ఉంటుంది. విలువలో 20 శాతం పన్నుతోపాటు సెస్సు, సర్‌చార్జీలు పడుతాయి.సావరిన్ గోల్డ్ బాండ్ (ఎస్‌జీబీ)ఎస్‌జీబీల్లో పెట్టుబడికి ఉన్న గరిష్ఠ పరిమితి వ్యక్తులకైతే ఏటా 4 కిలోలు.సెకండరీ మార్కెట్ నుంచి కొన్నవైనా, ప్రభుత్వం జారీ చేసినవైనా ఏవైనాసరే ఈ పరిమితిని దాటరాదు.అయితే బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థల ద్వారా తాకట్టుగా ఉండే హోల్డింగ్స్‌కు ఈ పరిమితి వర్తించదు.సావరిన్ గోల్డ్ బాండ్ల కొనుగోళ్లపై జీఎస్టీని చెల్లించనక్కర్లేదు. ఎస్‌జీబీపై ఏటా 2.5 శాతం వడ్డీరేటు ఉంటుంది. అయితే ఈ ఆదాయం పన్ను పరిధిలోకే వస్తుంది.ఎస్‌జీబీలను కొన్న ఎనిమిదేండ్ల తర్వాత పొందే లాభాలకు పన్ను వర్తించదు.గోల్డ్ ఈటీఎఫ్‌లు, మ్యూచువల్ ఫండ్స్ గోల్డ్ ఎక్స్చేంజ్ ట్రేడెడ్ ఫండ్ (ఈటీఎఫ్), మ్యూచువల్ ఫండ్స్‌ల్లో పెట్టుబడులు మూడేండ్లు దాటితే వాటిపై వచ్చే లాభాలపై దీర్ఘకాలిక మూలధన లాభాల పన్ను ఉంటుంది. విలువలో 20 శాతం పన్ను, 4 శాతం సెస్సు పడుతుంది.మొదటి మూడేండ్లు ఈ పెట్టుబడుల ద్వారా వచ్చే లాభాలపై మీ ఐటీ శ్లాబు ప్రకారం పన్నులు వర్తిస్తాయి.వేర్వేరు గోల్డ్ ఇన్వెస్ట్‌మెంట్ సాధనాలకు రకరకాల ఖర్చులు,కనీస-గరిష్ఠ పరిమితులు, కాలవ్యవధులుంటాయి. పెట్టుబడికి ముందే వీటిని పరిశీలించి ఓ నిర్ణయం తీసుకోవాలి.పరిమితులు, ఐటీ నిబంధనలు ఏం చెప్తున్నాయ్‌భౌతిక బంగారం కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) తమ అధికారులకు ఇచ్చిన తాజా సమాచారం ప్రకారం..పైండ్లైన మహిళ వద్ద 500 గ్రాములు, పెళ్లికాని ఆడవారు 250 గ్రాములు, పెండ్లితో సంబంధం లేకుండా పురుషులు 100 గ్రాములదాకా నగలు ఉంచుకోవచ్చు. ఐటీ సోదాల్లో ఈ మేరకు ఆభరణాలు దొరికితే సీజ్ చేయవద్దు. భౌతిక బంగారాన్ని కొన్న మూడేండ్లలోపు అమ్మితే స్వల్పకాలిక మూలధన లాభాల పన్ను పడుతుంది. ఆతర్వాత విక్రయిస్తే దీర్ఘకాలిక మూలధన లాభాల పన్ను వర్తిస్తుంది.స్వల్పకాలిక మూలధన లాభాల పన్నును పన్ను సహిత ఆదాయంపై వేసేదిగానే భావిస్తారు. దీన్ని ఆదాయ పన్ను (ఐటీ) శ్లాబుల రేట్ల ప్రకారం విధిస్తారు.దీర్ఘకాలిక మూలధన లాభాల పన్ను అనేది అమ్ముకున్న బంగారం విలువలో 20 శాతంగా ఉంటుంది. దీనికి 4 శాతం సెస్సు అదనం. అవసరమైతే అదనపు సర్‌చార్జీ ఉంటుంది.భౌతిక రూపంలో బంగారం కొనేటప్పుడు దాని విలువలో 3 శాతం వస్తు, సేవల పన్ను (జీఎస్టీ)గా చెల్లిస్తామన్నది తెలిసిందే.నగలు కొనడంపెట్టుబడేనా?నిజానికి దేశంలో బంగారం అనేది ఇప్పుడు భౌతిక రూపంలో నగలుగానే పెద్ద మొత్తంలో ఉన్నది. అయితే పసిడిలో పెట్టుబడికి ఇది సరైన పద్ధతి కాదని మార్కెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఆభరణాలు కొనేటప్పుడు తయారీ ఖర్చులు, జీఎస్టీ చెల్లించాల్సి వస్తుందని వారు గుర్తుచేస్తున్నారు. ఆపై నిల్వ, బీమా, ఏజెంట్ కమిషన్ల వంటి వ్యయాలు ఉండనే ఉంటాయని ఇదంతా మదుపరులకు లాభదాయకం కాదని వివరిస్తున్నారు.

# ట్విట్టరీలకు వీసా కష్టాలు.. గ్రేస్ పీరియడ్ దాటితే యూఎస్ వీడాల్సిందేనా




ప్రపంచంలోకెల్లా అత్యంత సంపన్నుడు ఎలన్‌మస్క్.. మైక్రో బ్లాగింగ్ సైట్ ట్విట్టర్‌ను టేకోవర్ చేయగానే సంస్థలోని 7,500 మంది ఉద్యోగుల్లో సగం మందికి ఉద్వాసన పలికారు. ఎలన్‌మస్క్ తీసుకున్న నిర్ణయంతో నిపుణులు ఉద్యోగాలు కోల్పోవడమే కాదు.. వారి ఇమ్మిగ్రేషన్ స్టేటస్ కూడా సందేహంలో చిక్కుకుంది.అమెరికాలో వర్క్ వీసాపై పని చేస్తున్న వారంతా యూఎస్ హెచ్-1 బీ వీసా కింద పని చేస్తున్నారు. అంతే కాదు హెచ్-1 బీ వీసాతోపాటు ఎల్-1 వీసాలపై పని చేస్తున్న వారు అమెరికాలో ఉద్యోగాలు కోల్పోతే కొత్త ఉద్యోగాన్ని సంపాదించుకోవాలంటే 60 రోజుల గ్రేస్ పీరియడ్ ఉంటుంది. ఆ గ్రేస్ పీరియడ్ ముగిసేలోపు కొత్త సంస్థలో ఉద్యోగం పొందడమో, అమెరికాను వీడటమో చేయాల్సిందే.ట్విట్టర్‌లో పని చేస్తున్న వారిలో 625 నుంచి 670 మంది హెచ్-1 బీ వీసా హోల్డర్లు ఉన్నారు. ట్విట్టర్ వర్క్‌ఫోర్స్‌లో హెచ్-1 బీ వీసాదారుల్లో సుమారు ఎనిమిది శాతం మంది ఉంటారని నేషనల్ ఫౌండేషన్ ఫర్ అమెరికన్ పాలసీ అనాలసిస్ ఆఫ్ యూఎస్ సిటిజన్ షిప్ అండ్ ఇమ్మిగ్రేసన్ సర్వీసెస్ (యూఎస్‌సీఐఎస్) డేటా చెబుతున్నది. ట్విట్టర్‌లో ఉద్వాసనకు గురైన వారిలో దాదాపు సగం మంది ఉండగా, వారిలో విదేశీ వర్కర్లు ఎంత మంది అన్న సంగతి తెలియదని ఇమ్మిగ్రేషన్ వర్గాలు తెలిపాయి.ట్విట్టర్‌లో పని చేస్తున్న హెచ్1 వీసాదారులకు వచ్చే ఏడాది సెప్టెంబర్ 30 వరకు గడువు ఉంది.హెచ్1బీ వీసా లాటరీలో ఎంపికైన వారు తదుపరి లాటరీ ప్రక్రియ వరకు వేచి ఉండొచ్చు. వారు పని చేస్తున్న సంస్థ నుంచి ఉద్వాసనకు గురైతే.. 60 రోజుల గ్రేస్ పీరియడ్ ముగిశాక స్వదేశానికి వెళ్లాల్సిందేనని, వారి సొంత గడ్డపై నుంచి అమెరికాలో ఉద్యోగాలు వెతుక్కోవచ్చునని నిపుణులు చెబుతున్నారు. అలా ఉద్యోగాలు పొందిన వారిని అమెరికాకు వచ్చేందుకు అనుమతించాలని సంబంధిత సంస్థ యాజమాన్యం ఇమ్మిగ్రేషన్ విభాగం ముందు పిటిషన్ దాఖలు చేయొచ్చు. ఇమ్మిగ్రేషన్ విభాగం వీసాకు ఆమోదం తెలిపిన తర్వాత వారు యూఎస్‌కు తిరిగి రావచ్చు.హెచ్ 1-బీ వీసా దారులకు 60 రోజుల గ్రేస్ పీరియడ్ ఉంది.. కానీ ఎల్-1, ఒ-1 వీసాలపై పని చేస్తున్న ఉద్యోగులకు మాత్రం కష్టాలు మొదలవుతాయి. వారు ఉద్యోగం కోల్పోయిన వెంటనే దేశాన్ని వీడాల్సిందేనని తేల్చి చెప్పారు లాక్వెస్ట్ మేనేజింగ్ పార్టనర్ పూర్వీ ఛోతానీ చెప్పారు.